మనం ఉత్తరాంధ్ర
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు :12

బాలికపై అత్యాచారం..నిందితులు అరెస్టు


9 లో..

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు కిమిడి కళావెంకటరావు



(మనం న్యూస్ పొందూరు) ఆరోగ్యవంతమైన సమాజమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగానే ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని 2వ రోజు చేపడుతున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి కిమిడి కళావెంకటరావు స్పష్టంచేసారు. బుధవారం జి.సిగడాం మండలం టంకాల దుగ్గివలసలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి కళావెంకటరావు హాజరై మాట్లాడుతూ ఆరోగ్యం ఆనందం అనే అంశంపై జన్మభూమి కార్యక్రమాన్ని అంతా సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. పుట్టిన నాటినుంచి మరణించే వరకు ప్రభుత్వమే ఆనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోందని ప్రధానంగా ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైన గర్భిణీ స్త్రీలకు మొదటి కాన్పు రూ 6వేలును మూడు విడతల్లో అందజేయడం జరుగుతుందని వివరించారు. చంద్రన్న బీమాను అంతా సద్వినియోగంచేసుకోవాలని సహజ మరణానికి రూ 2లక్షలు, ప్రమాదవసాత్తు మరణిస్తే .. **మిగతా 9వ పేజీలో**

రెండు కోట్లతో గుర్రపు పందేలా?

విశాఖపట్నం : దేశంలోనే తొలిసారిగా విశాఖ ఆర్‌కే బీచ్‌లో ' వైజాగ్ స్డన్ మిలియన్ ' పేరిట రెండు కోట్ల రూపాయల ప్రజాధనంతో గుర్రపు పందాలను నిర్వహించ తలపెట్టడం వివాదాస్పదంగా మారింది. పర్యాటకాభివృద్ది పేరిట ఇప్పటికే కోట్ల రూపాయలను జనంతో సంబంధం లేని కార్యక్రమాలకు ఖర్చు చేసిన పర్యాటక శాఖ జనవరి 20,21 తేదీల్లో గుర్రాలతో పందాలు, నృత్యాలు, ప్రదర్శనలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం గురించి పెద్దగా ప్రచారం చేయకుండా, ప్రజా ప్రతినిధులకు కూడా తెలియజేయకుండా ఖరారు చేయడం, కోస్తా నియంత్రణ మండలి (సీ ఆర్ జడ్) నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తెన్నెలపై నిర్వహించనుండడం చర్చనీయాంశంగా మారింది. అరకులో మూడు కోట్ల రూపాయలతో బెలూన్ ఫెస్టివల్, బీచ్‌లో రెండు కోట్ల రూపాయలతో మ్యూజికల్ నైట్, మరో మూడు కోట్ల రూపాయలతో విశాఖ ఉత్సవ్ నిర్వహించిన ఢిల్లీకి చెందిన ఈ-ఫ్యాక్టర్ సంస్థకే ఈ కార్యక్రమాన్ని ఏకపక్షంగా అప్పగించడం పట్ల అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. కోళ్ల పందాలపైనే రాష్ట్ర హైకోర్టు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో, హైదరాబాద్‌లో జరిగే రేస్‌కోర్సులకు విశాఖలో బెట్టింగ్‌లు జరగడాన్ని నిరసిస్తూ జనం రోడ్ల మీదకు వచ్చిన నిరసనలు వ్యక్తం చేసిన సందర్భంలో ప్రభుత్వమే రెండు కోట్ల రూపాయలు... **మిగతా 2వ పేజీలో**

ఐదున జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

- ఐదున జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన
- వేదికను ఖరారు చేసిన మంత్రి సుజయ్
- బొబ్బిలి బహిరంగ సభలో పాల్గొనున్న సీఎం
- ఏర్పాట్లును పర్యవేక్షించిన యాంత్రాంగం
- సీఎం పర్యటనను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్

6 లో..





యాగానికి వస్తాను

రక్షణమంత్రి నిర్మలా సీతారామన్



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట శ్రీచక్రపురంలో నిర్వహించబోయే యాగానికి తప్పకుండా వస్తానని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేసారు. ఈమేరకు . ఢిల్లీలో ఆమె కార్యాలయంలో శ్రీకాకుళం ఎం.పి. రామ్మోహన్నాయుడు.. **మిగతా 2వ పేజీలో**

యాగానికి వస్తాను

మొదటి పేజీ తరువాయి : ఆధ్వర్యంలో శ్రీచక్రపురం పీఠాధిపతి బాలభాస్కరశర్మ, యాగ నిర్వహణ కమిటీ సభ్యులు, ట్రస్టు సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా ఆమెకు శ్రీచక్రపురం గురించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం గతంలో చేసిన కార్యక్రమాల చిత్రమాలికల అల్బమ్ ను చూపించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి ఆలయం శ్రీచక్రపురం అని అటువంటి ఆలయ పరిధిలో నభూతో నభ్యష్యత్తు అన్నరీతిలో మహాయజ్ఞం నిర్వహిస్తున్నామని, తన సొంత జిల్లాలో జరగడం ఆనందంగా ఉందని ఇటువంటి బ హత్తర కార్యక్రమానికి తమరు తప్పక రావాలని ఎం.పి. రామ్మోహన్నాయుడు అన్నారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ఆమెకు నిర్వహకులు బహుకరించారు. అనంతరం ఆమెతో ఫిబ్రవరి నెలలో జరుగనున్న మహాయజ్ఞం యొక్క విశిష్టతను, ఏ విధంగా చేస్తున్నరో తదితర అంశాలను వివరించారు. ఈ యాగం ప్రపంచంలో ఎవరూ చేయలేదని మొట్టమొదటిసారిగా అమ్మవారి సంకల్పం తరపున తాను చేస్తున్నట్లు బాలభాస్కరశర్మ వివరించారు. రోజుకి 8960 మంది దంపతులతో 12 రోజులూ 660 మంది వేదపండితుల నడుమ నూట ఎనిమిది టన్నుల కుంకుమతో కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి బాలబాస్కరశర్మతోపాటుగా శివాని కళాశాల యాజమాన్య ప్రతినిధి దుప్పల వెంకటరావు, అంబేద్కర్ యూనివర్సిటీ రిజిష్టార్ గుంట తులసీరావు, దేశవ్యాప్త ప్రచార విభాగ కార్యదర్శి గులోనా, స్వచ్ఛంద సేవా సంస' వ్యవస్థాపకురాలు గీతా శ్రీకాంత్, వ్యాపారవేత్త జయరాం, పైడి చందులు పాల్గొన్నారు.

డెయిరీ సంక్రాంతి సంబరాలు



కశింకోట, మనం న్యూస్ : మండలంలోని విస్సన్నపేట గ్రామంలో బుధవారం సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా విశాఖ డెయిరీ పాడి రైతులకు బోనస్ పంపిణీ చేసింది. సుమారు 120 మంది రైతులకు రెండు లక్షల 94 వేల రూపాయలు పంపిణీ చేసింది. అలాగే జనశ్రీ ద్వారా మృతి చెందిన లబ్దిదారుడు కంఠంరెడ్డి బాబూజీ కుటుంబీకులకు 30వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు చిదిరెడ్డి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, డియిార జోనల్ మేనేజర్ ఎన్ నాగేశ్వరరావు, సూపర్వైజర్ రాంబాబు, మాజీ సర్పంచ్ గొల్లవిల్లి లక్ష్మి, ఎస్ కొండలరావు, ఎం. శ్రీను, వేతన కార్యదర్శి కె.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

సింహాచలంమనం : అడవివరం మహాత్మ జోతీభా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన బి.సి. బాలుర గురుకుల పాఠశాలలో 2002 నుండి 2008 సం॥రపు పూర్వపు విద్యార్థులు 1 లక్ష 10 వేల రూపాయలు విలువ గల 6 కంప్యూటర్లు, పుస్తకములు పాఠశాల డిజిటల్ లైబ్రరికి అందజేసారు. గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ సమక్షంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.బి.బి.రావు సిబ్బందికి అందజేసారు. పూర్వ విద్యార్థులకు కార్యదర్శి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అకాడమి గైడన్స్ ఆఫీసరు ఎస్.ఎస్.ఎన్.రాజు, అసిస్టెంట్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, కె.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూములపై సి.సి.ఎల్‌కు విన్నపం



సింహాచలం మనం: సింహాచలం దేవస్థానం భూ సమస్య కారణంగా వివాదంలో చిక్కుకున్న గ్రామకంఠ భూములు, స్మశానాలకు సంబంధించి అంశాలపై న్యాయం చేయాలని రాష్ట్ర చీఫ్ కమీషనర్ ఆష్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ అనీల్‌చంద్ర పునీతకు తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్‌జిల్లా ఉపాధ్యాక్షుడు పాశర్ల ప్రసాద్, 72వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహానరసింహం వినతిపత్రం సమర్పించినారు. శుక్రవారం అమరావతిలో మ్యు కార్యదర్శిని కలిసిన తెలుగుదేశం నాయకులు గ్రామ కంఠ భూములపై హక్కులు కోల్పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రభుత్వ గృహనిర్మాణాల పథకాలకు సైతం అర్హత లేకుండా పోయిందని పేర్కొన్నారు. దీనిపైశ్రీ అనీల్‌చంద్ర పునీత సానుకూలంగా స్పందించి విశాఖ జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్‌కు ఆదేశించారు.

మాదిగల రిజర్వేషన్లపై బాబు స్పష్టమైన హామీ ఇవ్వాలి

అక్రమంగా అరెస్ట్‌చేసిన మంద కృష్ణ మాదిగను తక్షణం విడుదలచేయాలి
ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆందోళన



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురం వస్తున్నందున మాదిగల రిజర్వేషన్‌పై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు తీర్మాణంచేసారు. ఈమేరకు మాదిగ రిజర్వేషన్ల కోసం శాంతియుతంగా దీక్ష చేస్తున్న మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను హైదరాబాద్‌లో నిన్న పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దాసరి తిరుమలం ాావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మున్సి ఎల్ కార్యాలయం ఆవరణలో ఎంఆర్ పీఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేసారు. దాసరి తిరుమలరావు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగను తక్షణం విడుదలచేయాలని, మాదిగలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఎస్సీలను, ఏబీసీడీలుగా విభజిజిం ఎచేయాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ గత 23 సంవత్సరాలుగా ఆనేక పోరాటాలు చేస్తుం ్నారని తెలిపారు. సీఎం కేసీయార్ ఎస్సీల రిజర్వేషన్ కోసం హామీ ఇచ్చారనీ, ఇప్పుడు వారే మాటతప్పి , మాదిగలను, మాదిగ ఉపకులాలను మోసం చేసారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాణ శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు కానుకుర్తి శంకర మాదిగ, బానుగిరి ప్రసాద్, గొంటి పోలయ్య, సవలాపురపు బీవ శిమ్మయ్య, దీర్గాశి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగం పక్షపాతి వైఖరి తగదు

వైకాపా నగర అధ్యక్షులు సాదు వైకుంఠరావు

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న 5 వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో వేదికలపై అధికారులతో కలిసి టీడీపీ అధ్యక్షుడు కూర్చోవడం వైకాపా పక్షాన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తున్నామని పార్టీ నగర అధ్యక్షులు సాదు వైకుంఠరావు డిమాండ్‌చేసారు. ఈమేరకు బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వైకాపా నాయకులు టి. కామేశ్వరి, చిట్టి రామారావు, అల్లిబిల్లి విజయ, వంజరాపు రామారావు, సుగుణ రెడ్డి తదితరులతో కలిసి సాదు వైకుంఠరావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏ అధికారంతో వేదికపై టీడీపీ అధ్యక్షుడు అన్ని తానై వ్యవహరిస్తున్నాడో ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేసారు. నీతి,నిజాయితీ పార్లమెంట్రీ డెమొక్రసీ అంటూ మాట్లాడే నేతలు వెంకటేష్ వ్యవహార శైలిపై అధికారం దుర్వినియోగం పక్షపాత వైఖరి తగదని వైకాపా రాష్ట్ర మహిళా నాయకురాలు టి. కామేశ్వరి విమర్శించారు.



పేదల చెంతకు సంక్షేమం, అభివృద్ధి

నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్



(మనం ప్రతినిధి, శ్రీకాకుళం) పేదల చెంతకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు జన్మభూమి కార్యక్రమాన్ని అధికార యంత్రాంగంతో కలిసి నిర్వహిం చడం జరుగుతోందని , ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం నగర పాలక సంస్థ 43వ డివిజన్ హయాతినగర్‌లో తోణంగి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రన్న కానుకల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ హాజరై లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందజేసారు. ఈ కార్యక్రమంలో 43 వడివిజన్ టీడీపీ కార్యకర్తలు, ఐ వర్మ, వై. హరికృష్ణ, అప్పలరాజు, కాశి, జగది, తాతారావు, స్థానిక వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

రెండు కోట్లతో గుర్రపు పందేలా?

(మొదటి పేజీ తరువాయి) ప్రజా ధనంతో గుర్రపు పందాలను నిర్వహిస్తుండాన్ని ఇక్కడి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఐర్లాండ్ దేశంలోని లే టౌన్ తరహాలో విశాఖలో గుర్రపు పందాలను నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖాధికారులు పేర్కొనడాన్ని నగర ప్రముఖులు తప్పు పడుతున్నారు. అరకు, బొర్రా గుహలు, లంబసింగి వంటి పర్యాటక స్థలాలకు స్వచ్ఛంధంగా తరలివస్తున్న పర్యాటకులను కనీస వసతులు కల్పించలేని పర్యాటక శాఖ కోట్ల రూపాయలను ఒకే సంస్థకు కట్టబెట్టడం వెనుక భారీ అవినీతే వుందని ఫోరం ఫర్ బెటర్ విశాఖ కన్వీనర్, మాజీ ఐ ఏ ఎస్ అధికారి ఈ ఎ ఎస్ శర్మ అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఆయన బుధవారం ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లేఖ రాశారు. విశాఖ నగరంలోని కింగ్ జార్జి ఆస్పత్రిలో ఎక్సరే, క్యాట్ స్కాన్, డయాలసిస్ యంత్రాలు లేక వేల మంది పేద రోగులు ఇబ్బందులు పడుతుంటే వాటి కొనుగోలును వదిలేసి కోట్ల రూపాయలను జనంతో సంబంధంలేని వినోదాలకు ఖర్చు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా వుంటే నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పర్యాటక శాఖ ఎలా పనిచేయాలో పక్కనున్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి అధ్యయనం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని సలహా ఇచ్చారు. రాష్ట్ర పర్యాటక శాఖాధికారులు చేస్తున్న దుబరా ఖర్చులపై దృష్టి సారించాల్సిందిగా ఆయన ముఖ్యమంత్రిని కోరారు. పది కోట్ల రూపాయలతో ఇప్పటికే విశాఖలో మూడు పనికిమాలిన ఉత్సవాలను నిర్వహించి అపఖ్యాతిని మూటకట్టుకొన్న పర్యాటక శాఖపై విచారణ జరపాలని వైఎస్సార్ పార్టీ నగర అధికార ప్రతినిధి పి మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. మురికివాడల్లో సదుపాయలకు పైసా కూడా విదల్చని చంద్రబాబు సర్కార్ కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని విందూ, వినోదాలతో దుబరా చేయడాన్ని వ్యతిరేకిస్తామని అన్నార

దివ్యదర్శన యాత్ర బస్సులుకు పచ్చజెండ ఊపిన ఎమ్మెల్యే ఆశోక్ బాబు



(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలో నిరుపేదలకు తిరుపతి,విజయవాడ,సింహచలం వంటి పుణ్యకేత్రాలకు దివ్యదర్శనం యాత్ర ఐదు బస్సులు కేటాయించారు.సుమారు 150 మంది భక్తులు ప్రయాణం చేస్తూన్నరు.ఈ బస్సులుకు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బెందాళం.ఆశోక్ బాబు పచ్చ జెండ ఊపి కోబ్బరి కాయ కోట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పీ.టి.సి.బెందాళం.రమేష్,సర్పంచ్ పాండవ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3న నిరుపేదలకు అండగా జన్మభూమి

(మనం న్యూస్,సరుబుజ్జిలి): తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని మండల జన్మభూమి కమిటీ సభ్యులు, మాజీ జట్పిఒసి సభ్యులు శివ్వాలసూర్యం అన్నారు. బుధవారం కొండలవలస,రోట్టవలస,షళంతి తెలికి పెంట గ్రామాలలో జన్మాభూమి, మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ముగా ఆయన మాట్లాగుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డానుంచి ప్రతీఒక్కరు సంతోషంగా ఉండాందుకు అనేక సంక్ష మ కానుకులు అన్ని మతాలకు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న ఊరు అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమ ంలో తాహశీల్ధార్ జేమ్స్ ప్రభాకర్ ఎంపిడిఒ ఎం పావని మండల స్వాక్ఛ్ భారత్ కో ఆర్డినేటర్ నందివాడ రమణబాబు, పూర్ణమ్మ హసింగ్ ఎ.ఇ గురునాధరావు ఎంఇఒ బాలరాజు పాల్గోన్నారు.

ప్రధానమంత్రిచంద్రన్న బీమా

(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మేజర్ పంచాయతీ లో గొండ్యలపుట్టుగ గ్రామంలో మంగళవారం మండల.తులసిబాయ్ చనిపొయిరు.విషయం తెలుసుకుని సర్పంచ్ పాండవ. చంద్రశేఖర్ తక్షణ సహాయం ఐదు వేలు రూపాయలు మతురాలు కుమార్తె మరియు నామిని రాజేశ్వరికి అందజేసారు.భీమా మిత్ర ప్రతినిధి కుమారి పాల్గొన్నారు.

సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ

(కవిటి.మనంప్రతినిధి.): శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలోని గోండ్యలపుట్టుగ,కొత్తపాలేం గ్రామంలో సంక్రాంతి చంద్రన్న కానుక లు జడ్పీ.టి.సి.బెందాళం ప్రకాష్,సర్పంచ్ పాండవ.చంద్ర శేఖర్ పంపిణీ చేశారు.పంపిణీలోగంటి.దశరథ,పి .బాలక్రిష? పాల్గొన్నారు.

జన్నభూమి కార్యక్రమం

(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలోని డి.గోనపపుట్టుగ గ్రామంలో జన్నభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తెదేపా అభివ ద్ధి కార్యక్రమాలు వివరించా రు.అర్హలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.వ ద్ధ్యప పించనలు మంజూరు చేశారు.కార్యక్రమంలో ఎమ్.పి.పి.శ్రీమతి బెందాళం.కిర ణ్ కుమారి,జడ్పీ.టి.సి.బెందాళం.రమేష్,ఎ.ఎమ్.సి.వైస్ చైర్మన్ సీపా న.వెంకటరమణ,ఎమ్.పి.డి.ఓ. రామక్రిషా?రావు పాల్గొన్నారు.

పేరుకే స్వచ్ఛభారత్

ప్రభుత్వ కార్యాలయాల వద్ద కానరాని మరుగుదొడ్లు

లిఎంపీడీవో కార్యాలయం వద్ద నమూనా కే పరిమితం!



(జలుమూరు మనం ప్రతినిధి): గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ నినాదం వినిపిస్తున్నాయి. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు చేస్తున్నాయి. 2019 నాటికి ఆరుబయట మలవిసర్జన రహిత గ్రామాలుగా తయారుచేయా లనే ఆశయంతో ప్రభుత్వాలు గత నాలుగు నెలలుగా కార్యాలయ పనుల కంటే గ్రామా లలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపైనే అధికారులు దష్టి సారించారు. మండల స్థాయి అధికారులను క్లస్టర్ స్థాయి అధికారులుగా నియమించి, గ్రామస్థాయి సిబ్బందికి మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు నిర్దేశించి వాటిని నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం అప్పజెప్పింది.గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఎలా ఉన్నా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పనుల కోసం వచ్చే ఎంతోమంది ప్రజలు, ప్రజాప్రతినిధులకు మాత్రం మరుగుదొడ్ల సదుపా యం కరువవుతుంది. తహసీల్దార్ కార్యాల యం, మండల విద్యాశాఖ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాల యం, మహిళా సమాఖ్య కార్యాల యం, పశువైద్య కార్యాలయం, ఇలా ఏ కార్యాలయం వద్ద కూడా మరుగుదొడ్డి సౌకర్యం లేదు.మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మాత్రం 2012 సంవత్సరంలో సుమారు పది వేలు ఖర్చుపెట్టి నమూనా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టినప్పటికీ దాన్ని వినియోగంలోనికి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఇక్కడకు వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులకు కూడా మరుగుదొడ్డి సమస్య తప్పడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛభారత్ కు సహ కారం అందివ్వని అధికారులు గ్రామాల్లో పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకో వాలని ప్రజలకు ఎలా చెబుతున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టి వాటిని వాడుకోవాలని లేకుంటే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిలిపి వేయడం జరుగుతుందని హెచ్చరికలు చేస్తున్న అధికారులు ముందు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకోసం మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుకుంటున్నారు. లేకుంటే వారి జీతాలు ప్రభుత్వం నిలుపుదల చేస్తుందా! అని ప్రజలు పలు విమర్శలతో కూడిన ప్రశ్నలు గుప్పిస్తున్నారు.

37వ వార్డులో జన్నభూమి మాఊరు



కంచరపాలెం ,మ నం న్యూస్: జివిఎంసి పరిధి 37వ వార్డులో జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్నిబాపూజీన గర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న వార్డు టిడిపి అధ్యక్షులు గంకల అప్పారావు మాట్లాడుతూ, పేదలకు, బడుగులకు, బలహీన వర్గాలకుప్రభుత్వం అనేకసంక్షేమ కార్యక్ర మాల్ని అమలుచేస్తోందని వీటిని సద్వినియోగంచేసుకోవాలన్నారు. అంగాన్వాడీ కేంద్రాలు ద్వారా గర్బిణీ మహిళల నుండి మొదలుపెట్టి కిశోర బాలికల వరకు పౌష్టికాహారాన్ని అందిస్తోన్నారన్నారు. ప్రభుత్వబడుల్లో మద్యాహ్న బోజన పథకంతో పాటుబాలికలకు దూరప్రాంతాలనుండి వచ్చి చదువుకొవాలనే ఉద్దేశంతో సైకిళ్ళనుఉచితంగాఅందజేస్తోందన్నారు. పేదలకు ఎటువంటి ఆపదవస్తే చంద్రన్నభీమా పథకం భరోసాకల్పిస్తోందన్నారు. దీనికి అర్హులైన వారు దరఖాస్తుచేసుకోవాలన్నారు. రాష్ట్ర విభజనత రువాతరాష్ట్ర అర్ధికపరిస్థితి సరిగ్గాలేకపోయిన తన దీర్ఘకాలిక అనుభవం, మేధస్సులో ఒకగాటినపెట్టినేడు దేశంలో ఏపిని అగ్రస్థాన ంలో నిలబెట్టారన్నారు. వార్డులో ఎంతోమంది నిరుపేదలు వున్నారనివారందరికి సంక్షేమ కార్యక్రమాలు అందజేయాలన్నదే తన ధ్యేయ మన్నారు. ఇంటింటికితెలుగుదేశం కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందిన దీనికి కార్యకర్తలు, వార్డు ప్రజలే కారకులన్నారు.అదే తరహలో ఈకార్యక్రమంకూడ విజయవంతం కావడం ఆనందంగా వుందన్నారు.ఈకార్యక్రమంలో జివిఎంసి అధికారులు, వార్డు ఉపాధ్యక్షులు రొంగలిమహేశ్వరరావు,పలువురుార్యకర్తలు,స్థానికు లు పాల్గోన్నారు.

నియంత పాలన అంతమొందించండి: నర్తురామారావు


(కవిటి.మనంప్రతినిధి.): కవిటి మండలంలో ఆర్.బెలగాంలో రచ్చబండ కార్యక్రమంలో ఇచాపేరం వైకాపా సమ న్వయ కర్త నర్తు.రామారావు నిర్వహి ంచా రు.ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు.రేషన్ కార్డులు కుడ లేవని,వ ద్ధ్యప పించనలు కూడ సరిగ అందంలేదని ప్రజలు తేలియజేసారు.రా మారావు మా ట్లాడుతూ ఈ రాష్టంలో వున్న నియంత పాలన అంతం చేయాలని మీ సమస్యలు జగనన్న పరిష్కారం చేశారు అని ఈ దిక్క మాలిన ప్రభుత్వా నికి బుద్ధి చెప్పండి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెందాళం .జయప్రకా ష్,పి.తిలక్,కడియ ల.ప్రకాష్,బతకల.బాస్కరరావు మరియు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్దానంలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళం జిల్లా కవిటి మండలంలో ఉద్దాన అభివ ద్ధి వేదిక సభ్యులు ఉద్దానంలో వున్న సమస్యలకు పరిష్కారం కోసం తమవంతు క షి చేయాలని కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీ బెందాళం.ఆశోక్ బాబుకు ఉద్దానా అభివ ద్ధి వేదిక సభ్యులు వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రధాన సమస్య కిడ్ని వ్యాధికి శాశ్వత నిర్మూలనకు తక్షణమే చర్యలు తీసుకోవా లిని,జీడి,కొబ్బరి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు .ఉద్దాన అభివ ద్ధి వేదిక అధ్యక్షుడు యస్.రామారావు,గాంధీ వర్మ,దేవరా జు దాస్,వాసు,కోదండరామయ్య,కుమార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)



విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం
(కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)




ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)




కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)



ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)



ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)



కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)



స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)



బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)



ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)



ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)



ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)



పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం



పాయకరావుపేట మనం న్యూస్: మండలానికి చెందిన శ్రీరాంపురం గ్రామంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ చెంచలపు సన్యాసమ్మ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ. సాంబశివరావు అధ్యక్షత వహించి మండలంలో అధికారుల ప్రతి శాఖ నుండి ప్రజలకు ఉపయోగపడే తమ వద్ద ఉన్న పథకాలను ఒకొక్కరిగా పిలుస్తూ తెలియజేసారు. దీనికి సంబంధించి డోక్రా శ్రీరాంపురం గ్రామంలో 85 సంఘాలు ఏర్పాటు చేసామని 55 లక్షల ఋణాలు అందజేసామన్నారు. 9,10 వ తరగతులు చదువుతున్న పిల్లలకు 135 మందికి స్కాలర్ ఇస్తున్నామని వడ్డీలేని ఋణాలు త్వరలోనే అందజేస్తామన్నారు. శ్రీ రాంపురం గ్రామం నుండి సాధికార మిత్రకు 45 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చామన్నారు. అదే విధంగా హౌసింగ్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుమారు ఎన్.టి.ఆర్ గృహనిర్మాణం క్రింద 89 ఇళ్ళు మంజూరు అయ్యాయని పి.యమ్.ఇ.ఒ పథకం ద్వారా 17 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. తద్వారా పప్పు శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ హౌసింగ్‌లో సగం బిల్లులు చేసి ఆగి పోయినవాటికి బిల్లులు చేస్తార అని ప్రశ్నించారు. దానిపై హౌసింగ్ వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఉంటే తప్పకుండా బిల్లులు చెల్లిస్తామని 25,000 రూపాయిలు అదనంగా ఇస్తామని తెలియజేసారు. అదే విధంగా పశువుల డాక్టర్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తద్వారా ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను ఆయా శాఖలవారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుణ సమాధాన్ 2 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పాయకరావుపేట మనం న్యూస్: రుణ సమాధాన్ 2 పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.బి.ఐ. బ్యాంక్ మేనేజర్ సామిత్రి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంక్‌లో లోన్‌లు తీసుకొని కట్టలేక పోతున్నవారికి ఈ పథకం ఉపయోగపడుతుందని ఈ పథకం ద్వారా నోషనల్ వడ్డీ మాఫీ మరియు పూర్తి కాయిలు మీద 50% నుండి 60% వరకు రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఈ పథకం క్రింద పాత ఋణం తీర్చినవారికి మరల కొత్త ఋణములు ఇవ్వబడునని అలాగే ఈ పథకం క్రింద మీరు అర్హులో కాదో తెలుసుకొనుటకు సంబంధిత శాఖా అధిపతిని సంప్రదించాలని పేర్కొన్నారు. తద్వారా మొబైల్ బ్యాంకింగ్ ఇంటి వద్దనే ఉంటూ అకౌంటెంట్ కావలసినపుడు ఎస్.బి.ఐ కిక్ మరియు యు.నో ఒన్లీ నెట్ ఒన్ ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చునని తెలిపారు. అదే విధంగా డిజిటల్ బ్యాంకింగ్ వలన ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని అకౌంటెంట్‌లు జాగ్రత్త పాటించాలన్నారు. పాయకరావుపేట, పాల్తేరు, ఉద్దండపురం, పెంటకోట గ్రామాల్లో ఎక్కువగా బకాయిలు ఉన్నారని తెలిపారు. ఈ నెల 8,9,10 తేదీలలో కేంప్ నిర్వహిస్తున్నట్లు బకాయిదారులు సెటిల్‌మెంటు చేసుకోవలసిందిగా తెలియజేసారు. తద్వారా టి.వి.లలో వచ్చే ఎఫ్.ఆర్.టి.ఐ బిల్లు ప్రవేట్ సెక్టార్ బ్యాంకులకు మాత్రమే వర్తించునని లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అలాగే ఎస్.సి., బి.సి., కాపు కార్పోరేషన్ లబ్ధిదారులు లోన్లు సక్రమంగా చెల్లించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే దళితుల లక్ష్యం కావాలి

విశాఖపట్నం ,మనంన్యూస్: అణగారిని వర్గాల జీవితాల్లో వెలుగురావాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగాప్రతి దళితుడు పనిచేయాలని అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులుపి. వెంకటరామాకృష్ణ అన్నారు. బుధవారం విజెఎఫ్‌లోఏర్పాటుచేసిన నూతన సంవత్సర్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూఅ.ఆ.ఫౌండేషన్ లక్ష్యాలకుఅనుగుణంగా దళిత న్యాయవాదులు పనిచేయాన్నా రు.రాష్ట్ర బార్‌కౌన్సిల్ ఎన్నికల్లో దళిత న్యాయవాదులకు అందరు సమిష్టిగా మద్దతు పలకాలన్నారు.ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర కన్వీనర్ బైపాఅరుణ్‌కుమార్ మాట్లాడుతూ, దేశంలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, లౌకికవాదం ప్రమాదకరపరిస్థితిలో వుందని ఆవేదనవ్యక్తంచేసారు. ప్రముఖన్యాయవాది కదిరిరాము మాట్లాడుతూ, డా.బిఆర్ అంబేద్కర్‌చూపిన బాటలో ప్రతిఒక్కరూ పయనించాలన్నారు. దేశంలో మతతత్వవా దుల ఆగడాలురోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్ని త్వరతగతినపరిష్క రించాలన్నారు. మనువాదులే నేడు దేశాన్ని పాలిస్తోన్నారని, దళిత,బిసి,మైనారిటీ లంతాఐక్యంగా వుండి అంబేద్కర్ ఆలోచనవిదానాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు.అనంతరంముఖ్యఅతిథుల చేతుల మీదుగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో న్యాయ వాదులు లక్ష్మన్న, ఎం.సుబ్బయ్య, భీమన్న, పాకాసత్యనారాయణ, శశికళలుపాల్గొన్నారు.

దళిత నాయకుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ



పాయకరావుపేట మనం న్యూస్:మనిషి కష్టాలలో ఉన్నపుడు చెయ్యి అందించే సంస్కారాన్ని కలిగివుండటమే మించిన సేవ లేదని దళిత నాయకులు నెలపర్తి అర్జునరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు చేయుత నివ్వడం వల్ల వారు కొంత వరకు అభివృద్ధి చెందుతారని నిరుపేదలను ఆదుకోవడం, నిరుపేదలకు సహాయం చేయడం యువకులు అలవర్చుకొన్నపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తద్వారా పాయకరావుపేటలో మత్స్యకారులకు దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, మోరంపూడి బుజ్జి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసారు. ఆదే విధంగా ప్రతి ఒక్కరు ఎదుట మనిషికి సహాయం చేయడం అలవర్చుకొన్నపుడే సమసమాజం ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాదులు దూరం

తుమ్మపాల (అనకాపల్లి), మనం న్యూస్ : సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని మండలంలోని మామిడిపాలెం సర్పంచ్ కె. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తను దగ్గరుండి తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటినే కాదు గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇది అందరి సమిష్టి బాద్యతని అన్నారు. గ్రామంలో ప్రధానంగా శానిటేషన్ బాగుండే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టోన్ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వీఆర్వో సుమిత్ర, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పొందల.క్రిషారావు,సర్పంచ్‌మహంకాళి.క్రిషారావు,వి.ఆర్.ఓ.వజ్జ.,డీలర్లుబి.మోహనరావు ,సల్ల.క్రిషారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో వాగ్వివాదం



అనకాపల్లి : మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయితీలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు విపక్ష నాయకులకు తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. సభ ప్రారంభమైన వెంటనే సీపీఐ నాయకుడు కోన లక్ష్మణ, బీఎస్పీ నాయకుడు సూదికొండ మాణిక్యాలరావు, ఏఐటీయూసీ నాయకుడు పిన్నింటి రాజు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీసారు. గతంలో నిర్వహించిన జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు అతీగతీ లేనపుడు ఇపుడు ఈ సభలు నిర్వహించడంలో అర్థం లేదని అన్నారు. చాలా సమస్యలు పరిష్కరించామని అధికారులు చెప్పడంతో ఇరువర్గాల నడుమ వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ దశలో రంగప్రవేశం చేసిన పోలీసులు ఆందోళనకారులను సభ నుంచి గెంటి వేసారు. ప్రజా సమస్యలపై నిలదీసినందుకు అధికారులు ఈ విధంగా చేయడం సరికాదని, ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వీరు నిష్క్రమించారు.

మామిడిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

తుమ్మపాల (అనకాపల్లి), మనం న్యూస్ : మండలంలోని మామిడిపాలెం గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కరణం శ్రీనివాసరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. సీజన్‌లో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వీఆర్వో సుమిత్ర, అంగన్వాడీ కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు, సాక్షర భారతి సభ్యులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికే పెద్దపీట

ఆమదాలవలస,మనంప్రతినిధి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎస్ఆర్‌సి పేట సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు అన్నారు.బుధవారం శ్రీనివాసాచార్యులపేట లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం లో భాగంగాఅధికారులు జన్మభూమి లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదలపక్షపాతి తమ ప్రభుత్వం పనిచేస్తుందని ,పేదలను ఆదుకోడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు పనిచేస్తున్నరన్నారు.కార్యక్రమంలో చంద్రన్నకానుకలు అందచేసారు.కార్యక్రమంలో తహశీల్దార్ కె .బాబ్జీరావు,వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలతో పేదలకు పండుగ

రాష్ట్రనీటిపారుదల శాఖ బోర్డు సభ్యులు మొదలవలస రమేష్

ఆమదాలవలస,మనంప్రతినిధి:రాష్ట్రంలో పేదలకు చంద్రన్న కానుకలతో పండుగవచ్చిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ బోర్డు సభ్యులు మొదలవలస రమేష్ అన్నారు.బుధవారం పట్టణంలో గల 11 వవార్డులో ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా పేదలకుఇస్తున్న సంక్రాంతి చంద్రన్న కానుకలు అందచేసారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పేదలకు పండుగసందర్భంగా 6 వస్తువులతో కూడిన చంద్రన్న కానుకలు అందింస్తుందని,దీనితో పేద వర్గాల ప్రజలకు కనీసం సంక్రాంతి రోజైనసంతోషంగా గడుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రెండోపంటకు నీరందిస్తాం

జన్మభూమిమా ఊరుకార్యక్రమంలో ప్రభుత్వవిప్ కూన రవికుమార్



ఆమదాలవలస,మనంప్రతినిధి:నియోజకవర్గం లో అన్ని ప్రాంతాలకు రెండోపంటకు సాగునీరందించి సస్యశ్యామలం చేస్తామని ప్రభుత్వవిప్ కూన రవికుమార్ అన్నారు.బుధవారం జన్మభూమిమాఊరు కార్యక్రమంలో భాగంగా జోన్నవలస లో నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్నవిప్ మాట్లాడుతూస్వతంత్ర భారతావని లో పేదరికం అంతరించలేదని,దీనివల్ల తమ ప్రభుత్వంపేదరిక నిర్మూలనతో పాటు మానవ జీవన భద్రతకు పెద్దపీటవేస్తూందని తమ ప్రభుత్వం వృద్దులు,వితంతువులు ,దివ్యాంగులు ,కళాకారుల జీవన మనగడను దృష్టిలో ఉంచుకొని జీవనోపాది మెరుగుపడేందుకు జీవన భద్రత కోసం ఎన్‌టిఆర్ భరోసా ప్రవేశపెట్టారని,వీటితో పాటు ఆహారభద్రత,చంద్రన్న భీమా,విద్యుత్‌భద్రత దీపం పథకం,తాగునీటి,గృహ భద్రత,ఆత్మగౌరవం,ఆరోగ్య,విద్యాభద్రత,ఇం టింటా పశుసంపద, ఉపాధి,ఉద్యోగ, శాంతి భద్రతలతో పాటు సమాచార సాంకేతిక విజ్ఞానం తోపాటు ప్రతీ కుటుంబం ఆర్ధికంగా నిలదొక్కుకోనేందుకు కనీస ఆదాయం పదివేలు రుపాయలు సమకూరేల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు తయారుచేసారని తెలిపారు.రానున్న కాలంలో మరింత పురోగతి,ప్రగతి సాదించేందుకు కృషి చేస్తున్నరని వివరించారు.కార్యక్రమంలో ప్రత్యేక అదికారి విక్రాంత్ పాటిల్‌తో పాటు ఎమ్‌పిడివో అబీబ్,టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్,జిల్లా టిడిపి మహిళవిభాగం అద్యక్షరాలు మెట్ట.సుజాత,రాష్ట్ర కనీసవేతన సంఘం బోర్డు కమిటీ సభ్యులు కోట గోవిందరావు,సర్పంచ్ రామకృష్ణ,జోగిచంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

గుండెనిండా భయంతోనే రైతుబతుకు

ప్రభుత్వవిప్ కూన రవికుమార్

ఆమదాలవలస,మనంప్రతినిధి: రాష్ట్రంలో రైతులు గుండెనిండా భయంతోనే బతుకుతున్నారని,తమప్రభుత్వం వారికి భరోసా ఇస్తూందని ప్రభుత్వవిప్ కూనరవికుమార్ అన్నారు.బుధవారం ఆమదాలవలస నియోజకవర్గం రైస్ మిల్లర్సు ఆసోసియేషన్ ఆద్వర్యంలో మిల్లర్సుకార్యాలయం విప్ ప్రారంబించారు.ఈ సందర్భంగా పాల్గొన్నవిప్ మాట్లాడుతూ జిల్లా లో వ్యవసాయవనరులు న్యాయనికని వ్యవసాయ పరిశ్రమలే లేవన్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో రు.48వేల కోట్లు ప్రాజెక్టుల మీద ఖర్చు చేసామని,రానున్న కాలంలో వ్యవసాయం మీద మంచి ఫలితాలు రైతులకు అందుతాయని,జిల్లాలో అభివృద్ధి వ్యవసాయ పరంగా ముందుంటుందన్నారు.జిల్లాలో 5 లక్షల ఎకరాలకు రెండోపంటకు సాగునీరందిస్తామని తెలిపారు.దానికనుగుణంగా వ్యవసాయపరిశ్రమలు రావాలని,దానికి రైస్ మిల్లరు తమవంతు కృషి చేయాలని కోరారు .అలాగే రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటుతో పాటు రవాణా సౌకర్యం కల్గించి మిల్లర్లు వారికి సహాయం చేయాలని సూచించా రు.పరిపాలనా సౌలభ్యం కోసం నిభంధనలు మార్పుచేయడం తప్ప రైతులకు అందుబాటులో ఉండేలా అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకు మందు వేర్‌హౌస్ గోదాంలను సంబందిత అదికారులతో పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఆర్ .వేంకటేశ్వర రావు,జిల్లా రైస్ మిల్లర్సు అద్యక్షులు భోయిన.రమేష్ ,ఆమదాలవలస మిల్లర్సు అద్యక్షులు సువ్వారి



అనిల్‌కుమార్,మిల్లర్సుసంఘం ప్రతినిదులు పి.వెంకటరమణ,ఎమ్ సూర్యనారాయణ,రాష్ట్రకనీ సవేతనాల సంఘం బోర్డు సభ్యులు కోట గోవింద రావు లతో పాటు జిల్లా రైస్ మిల్లర్సు సంఘం సభ్యులు పాల్గొన్నారు.అనంతరం తమసమస్యలను ప్రభుత్వానికి నివేదించాలని విప్ ని కోరారు.

ప్రజాసంక్షేమానికి పాటుపడతాం

మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస,మనం ప్రతినిధి: పట్టణంలో ప్రజాసంక్షేమానికి తమ ప్రభుత్వం పాటుపడుతుందని,తద్వారా అభివృద్ది జరుగుతుందని ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు.బుధవారం ప్రభుత్వం జన్మభూమిమాఊరు కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ లో గల2,22వవార్డు కృష్ణాపురం,లక్ష్ముడుపేట లో నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ కుటుంబవికాసమే సమగ్రరాష్ట్ర వికాసం సంపూర్ణ దేశ వికాసం అని తద్వారా రాష్ట్రం,దేశం లోని అన్నిప్రాంతాలలో అన్నిరంగాలు అభివృద్ధి తో విరగబూస్తాయని,ఆర్దికవృద్దితో ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబవికాసానికి 15 సూత్రాలను ప్రవేశపెట్టారని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా కుటుంబవికాసానికి అంకితమవుతూ మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువురుకి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్‌బి.రాము,పట్టణ జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్,కౌన్సిలర్ల్ కెవిరాజ్యలక్ష్మీ,డి.చిరంజీవి తదితరులు పాల్గోన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

మిడ్డే మిల్స్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి

నిధుల కోతతో పేదల కడుపు కొట్టొద్దు

మాజీ మంత్రి ధర్మాన సంఘీబావం

(మనం ప్రతినిధి శ్రీకాకుళం): ప్రభుత్వ పాఠశాలలో గత పదిహేను సంవత్సరాలుగా మధ్యాహ్నభోజన పథక నిర్వాహకులుగా పనిచేస్తున్న వారి జీవితాలను ప్రభుత్వం కాలరాసే విధానాలు విడనాడాలని ఈ పథకాన్ని ప్రైవేటుకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించి మధ్యాహ్నభోజన పథక నిర్వాహకులను ఆదుకోవాలని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆద్వర్యంలో పథక నిర్వాహకులు చేపట్టిన ధర్నా శిబిరానికి ధర్మాన హాజరై సంఘీబావంగా మాట్లాడారు. మహిళా కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఆర్థిక ఇబ్బందులకు ఎదురొడ్డి మధ్యాహ్నభోజన పథకాన్ని నిర్వహిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా పాఠశాలలో మిడ్డే మీల్స్ కేంద్రాల్లో మౌళిక సవతులు మెరుగుపర్చాలని పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాలు అధికంగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకానికి నిధుల కోతతో పేదల కడుపు కొట్టొద్దని ధర్మాన హితవు పలికారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. మహాలక్ష్మీ, యూనియన్ నాయకురాలు , కె. నాగమణి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం ఐదువేలు అమలుచేయాలని పెండింగ్‌లో ఉన్న



బిల్లులు బకాయి వేతనాలు తక్షణం చెల్లించాలని పథక నిర్వాహణకు అవసరమైన వంట గ్యాస్‌ను సబ్సిడీపై అందజేయాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో ధర్మాన వెంట చల్లా రవికుమార్, మూకళ్ల తాతబాబుతోపాటు మిడ్డే మీల్స్ యూనియన్ నాయకులు ఎన్. గీతాబాల ధనలక్ష్మీ, ఉత్తర, చంద్రకళ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నన్ను తొలగించే అధికారం కృష్ణయ్యకు లేదు

బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు



డాబాగార్డెన్స్, మనం న్యూస్: రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా వున్న తొలగించే అధికారంఎమ్మెల్యే, రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు లేదని బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులుపోలాకి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కుగౌరవ అధ్యక్షులుగా వున్న ఆర్.కృష్ణయ్య రాష్ట్ర విడిపోయిన తరువాత ప్రాంతీయసెంటిమెంట్ బలంగా వున్న నేపథ్యంలో గౌరవ అధ్యక్షులుగా ఏపీకిచెందినవ్యక్తిని నియమించాలని ఈనెల 27న సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలోతీర్మానించామన్నారు. అంతేకాని జాతీయస్థాయిలో కృష్ణయ్య చేసిన కృషినితక్కువ చేయడం కాదన్నారు. ఆయన చేసే కార్యక్రమాలకు తమ మద్దతు ఎప్పుడు వుంటుందన్నారు. ఏపీ ప్రభుత్వం కాపుల్ని బీసీల్లో చేరుస్తూ ఇటీవలనిర్ణయం తీసుకుందని, దీంతో తాము బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే ఎవరినైనా బీసీల్లో చేర్చుకోవచ్చునని సీఎం చంద్రబాబుకుతెలిపామన్నారు. రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం ఏ రాజకీయపార్టీలకుఅనుకూలం కాదని, ఆర్.కృష్ణయ్య టిడిపి ఎమెల్యేగా కొనసాగడం వలనరాజకీయ ముద్రపడుతుందన్నారు. దీని దృష్ట్యా రాజకీయాలకు అతీతంగాతమ సంఘానికి గౌరవఅధ్యక్షునిగా నియమించాలని నిర్ణయించామన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేయాన్నారు.బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి, విచ్ఛిన్నం చేయడానికి కొన్ని శక్తులుకుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ఏపీ ట్రాన్స్‌కో అధ్యక్షులు జె. కృష్ణమూర్తి, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కె. అప్పారావు, ఏపీడీసీఎల్ అధ్యక్షులు కె. సాయిబాబు, డి. సతీష్, జాయింట్ సెక్రటరీ కె. శంకరరావు, టెజరర్ కె. సాయిరామ్ మూర్తి పాల్గొన్నారు.

తెలుగు పరిరక్షణను జన్మభూమితో అనుసంధానం చేయాలి



డాబాగార్డెన్స్, మనం న్యూస్: తెలుగు భాషా పరిరక్షణను జన్మభూమితో అనుసంధానం చేయాలని లోక్‌నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో, వార్డులో జన్మభూమి సభలు జరిగినప్పుడు అక్కడ పాఠశాల్లో తెలుగు మాధ్యం బోధిస్తున్నారో లేదా అడిగితెలుసుకోవాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అయిదు నిమిషాలు కేటాయించి, తెలుగు భాష అభివృద్ధి కృషి చేయాలన్నారు. 2018ను తెలుగు భాష పరిరక్షణ సంవత్సరంగా ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. విజయవాడలో జరిగిన పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన మేరకు సీఎం తెలుగు భాష పరిరక్షణకు ప్రకటన చేయడం హర్షనీయమన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త నిర్ణయాన్ని తీసుకోవడాన్ని తాము స్వాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నామ ఫలకాలు, శిలాఫలకాలను కూడా తెలుగులోనే రాయాలని ఆయన కోరారు. రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కోరారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌తో, సీఎం చంద్రబాబు చర్చించి రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐదున జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన







పార్వతీపురం/విజయనగరం ప్రతినిధి, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు విడతలుగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల సందర్భంగా జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదో విడత జన్మభూమిలో పాల్గొనేందుకు మరోసారి జిల్లా పర్యటనకు వస్తున్నారు. జిల్లాకు చెందిన రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు జన్మభూమి కార్యక్రమానికి జిల్లాకు రావాల్సిందిగా సీఎంను కోరినప్పటికీ షెడ్యూల్ ఖరారు కాలేకపోవడంతో కాస్తా నిరాశ చెందారు. అయితే ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి-మా ఊరు బహిరంగ సభలో పాల్గొనేందుకు జిల్లాకు వస్తున్నట్టు సీఎంవో కార్యాలయ వర్గాల నుంచి జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు రావడంతో అందుకు సంబందించి వేదికను ఖరారు చేసేందుకు మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుతో కలిసి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ నేతృత్వంలోని అధికార యంత్రాంగం బుధవారం బొబ్బిలిలో పర్యటించింది. ఈ సందర్భంగా మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుతో కలిసి బొబ్బిలిలోని ఆర్ఎస్ఆర్‌కె కళాశాల మైదానంలో సీఎం బహిరంగ సభను నిర్వహించడానికి నిర్ణయించారు. మంత్రి సజయ్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల ఐదో తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బొబ్బిలిలో నిర్వహించే ఐదో విడత జన్మభూమి గ్రామ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటల వరకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్పీ పాలరాజు పార్వతీపురం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సీఎం పర్యటన ఏర్పాట్లు పై సమావేశం నిర్వహించిన కలెక్టర ఎవరు ఏఏ పనులు చేయాలో దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఐటీడీఎ పీవోను ఇన్‌చార్జీ అధికారిగా నియమించారు. ఈ నెల 4న సాయంత్రానకి హెలీప్యాడ్ పనులు పూర్తి చేయాలని రహదారుల భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సభా వేదికకు పక్కన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారుల సూచనలు మేరకు బారికేడింగ్ నిర్మించాలన్నారు. ఐదో తేదీన జన్మభూమి ప్రాధాన్యతాంశాలు విద్యా వికాసం, కుటుంబ వికాసం, సమాజ వికాసం పై చర్చ జరగాలన్నారు. సభా ప్రాంగణంలో వైద్య శిబిరం, పశు వైద్య శిబిరం, అభివృద్ధి, విద్యపై స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో కూచిపూడి నృత్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. పట్టణంలో మెరుగైన పారిశుద్ధ్యపు పనులు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. సభా స్థలంలో తాగునీటి సదుపాయాలు కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం, మున్సిపల్ కమీషనర్‌లకు సూచించారు. సీఎం పర్యటన రహదారిలో రోడ్లుకిరువైపులా ఉన్న పొదలను తొలగించాలన్నారు. భోజన సదుపాయాలు కల్పించాలని జెడ్పీ సీఈవోకు సూచించారు. పాతిక వేల మంది ప్రజలు హాజరవుతారని, మహిళా సంఘాల నుంచి 10 వేల మంది, ఉపాధి కూలీలు 10 వేలు, రైతులు 5 వేల మంది హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై నివేదిక సిద్ధం చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సభా ప్రాంగణంలోకి అనుమతించమని చెప్పారు. చంద్రన్న బాటలో సీసీ రోడ్లు, గృహ నిర్మాణం, మినీ స్టేడియం నిర్మాణాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తాం...

ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎస్పీ పాలరాజు అన్నారు. హెలీ ప్యాడ్ వరకు ఎవరు వస్తారో ముందుగా నిర్ణయించాలని సూచించారు. వేదికపైకి వచ్చేలా ప్రజా ప్రతినిధులు, అధికారుల జాబితాను ప్రోటోకాల్ ప్రకారం సిద్ధం చేయాలన్నారు. రామభద్ర పురం, తెర్లాం, పార్వతీపురం ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఒకే చోట పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతం నుంచి సభాస్థలికి కాలినడకన వెళ్లవలసి ఉంటుందని అందరూ సహకరించాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి పాస్‌లు ఇవ్వాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఎ పీవో డా.లక్ష్మీశా, డీఆర్‌వో ఆర్ఎస్ రాజ్‌కుమార్, పార్వతీపురం ఆర్డీవో సుదర్శన దొర, జెడ్పీ సీఈవో టి వెంకటేశ్వరరావు, ఎఎస్పీ దీపిక, డీఎస్పీ సౌమ్యలత అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి గంటా







భీమునిపట్నం, మనం న్యూస్: చదువుతో పాటుగా క్రీడలకు కొంత సమయం కేటాయించాలని మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. దాకమర్రి రఘు కళాశాలలో ఐదు రాష్ట్రాల సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాలుర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రధాన్యం ఇస్తుందన్నారు. అగనంపూడి లో 150 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని, కష్టపడి పనిచేస్తే ఏదైనా సాదించుటకు అవకాశం ఉంటుందని, క్రీడల్లో గెలుపోటములు తేలికగా తీసుకోవాలని క్రీడాకారుల నుద్దేశించి సూచించారు. అనంతరం రఘు కళాశాల నుండి ఆంధ్ర రంజీ ట్రోఫీకి ఎంపికైన ఎర్ర పద్విరాజు ను సన్మానించి కళాశాల తరపున ఇరవై వేల రూపాయల చెక్కును ప్రోత్సాహక బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు, రఘు విద్యా సంస్థల చైర్మన్ రఘు, ఏ. యూ. వీసీ ఆచార్య నాగేశ్వరరావు, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, ఏ. యూ.క్రీడా విభాగ సంచాలకులు విజయ మోహన్, జేఎన్టీయూకే వీసీ వి.ఎస్.ఎస్.కుమార్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

త్రీటౌన్ ఎస్‌హెచ్‌వో సస్పెన్షన్

విశాఖపట్నం క్రైం, మనం న్యూస్: మూడవ పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం నగర పోలీస్‌కమిషనర్ టి.యోగానంద్ ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి వున్నతాధికారులు తెలిపిన వివరాలు...ఉత్తర భారత దేశానికి చెందిన దంపతులు నగరంలో నివాసం వుంటున్నారు. వీరిద్దరి మధ్య చిన్నపాటి వివాదం రావడంతో భార్య మాధవి(పేరు మార్చాం) మూడవ పట్టణ (ఎస్‌హెచ్‌వో) స్టేషన్ హౌస్ ఆఫిసర్‌ను సంప్రదించింది. ఈ క్రమంలో సదరు అధికారి అయినా బెండి వెంకట రావు కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు సదరు బాధితురాలు నగర సీపీ యోగానంద్‌కు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాధమిక ఆధారలు సేకరించిన సీపీ వెంటనే విధుల నుండి తాత్కలికంగా తప్పుకోవాలని సస్పెండ్ చేస్తూ బెండి వెంకటరావుకు నోటీసు జారీ చేశారు. ఈ స్థానంలో ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్ సీఐగా విధులు నిర్వహిస్తున్నా మళ్లా శేషుకు మూడవ పట్టణ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. స్టీల్‌ప్లాంట్ సీఐగా విజయనగరం పరిధిలో వీఆర్‌లో వున్నా ఏ.వి.లీలారావును నియమిస్తూ సీపీ యోగానంద్ ఆదేశాలు జారీ చేశారు.

నేనేటువంటి తప్పు చేయలేదు...

విధి నిర్వాహణలో ఖచ్చితంగా వ్యవహారిస్తాను...నేను ఎటువంటి తప్పు చేయలేదు...ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు ఎటువంటి అరోప ణలు లేకుండా నిర్వహిం చాను. వరుసగా త్రీటౌన్ పరిధిలో కార్య క్రమాలు ఉండటంతో ఆమె కేసు విషయంలో ఆలస్యం అయింది అంతే.

బెండి వెంకటరావు

పేదల ఆనందమే లక్ష్యం

జన్మభూమిమాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని పేదల ఆనందమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని రెండో రోజు వైద్యం ఆనందం పేరుతో నిర్వహిస్తోందని అంతా సద్వినియోగంచేసుకోవాలని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక 44వవార్డు రెల్లివీధిలో వార్డు ఇన్‌చార్జ్ కొవ్వాడ సుశీల జన్మభూమి కమిటీ నాయకులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, ఇప్పిలి తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలకు మూడవ నెలనుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులచే అన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసూతి సాయం సైతం ప్రభుత్వం అందిస్తోందని ఏడు రకాల ఆరోగ్య పరీక్షలు చేయించడం జరుగుతుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలనుంచి దూరంగా ఉండవచ్చునని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వసనీయత పెంచేలా చర్యలు చేపడుతున్నామని పేదల ముంగిటకే ప్రభుత్వ వైద్య అందించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె భరోసా కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కృసిచేస్తున్నారని అన్ని వర్గాలకు అర్హతే ప్రాతిపదికగా అవినీతి రహితంగా అభివృద్ధి కార్యక్రమాలు , పెన్షన్‌లు , రేషన్‌కార్డులు అందిస్తున్నామని వివరించారు. చంద్రన్నబీమా పేదల పాలిట వరంగా ఉందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి వచ్చే నెలనుంచి పెళ్లి కానుక అందిస్తున్నారని పేదలు వివాహ సమయంలో ఆర్థిక సిబ్బందులు తట్టుకొని ఆనందంగా వివాహాలు జరిపించుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా మీ అందరి ఆధారాభిమానాలతో గడిచిన మూడున్నర ఏళ్లుగా శాసన సభ్యురాలుగా పనిచేస్తున్నానని అదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి సహకారంతో తీసుకొని వస్తానని ఈ సందర్భంగా స్పష్టంచేసారు.


లబ్ధిదారులకు చంద్రన్న కానుకల పంపిణీచేస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

అనంతరం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పలువురి మహిళలకు సామూహిక శీమంతాలు నిర్వహించారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పరిరక్షించుకోవాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేలా వైద్యులు సూచనలు పాటించాలని ఆమె స్పష్టంచేసారు. టీడీపీ నగర అధ్యక్షులు, జన్మభూమి కమిటీ సభ్యులు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ విమర్శలు ఏనాడు పట్టించుకోనని పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతికి అక్రమాలకు అస్కారంలేకుండా అందిస్తున్నామని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి సహకారంతో ప్రజల చెంతకు పాలన తీసుకొని వచ్చేందుకే కృషిచేస్తున్నామని వివరించారు. జన్మభూమి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగంచేసుకోవాలని అర్హులైన వారందరికీ పెన్షన్‌లు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మంజూరుచేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ లు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ కొవ్వాడ సుశీల, సీపీఓ ఎం.ఎన్.రాణి, సూపర్‌వైజర్ యశోద, టీడీపీ నాయకులు తోనంగి వెంకన్న యాదవ్, కరగాన రాము, కరగాన భాస్కర్, పెద్ది భరణికుమార్, పెద్ది కవిత, పాట్నూరు నాగమణి, గుడ్ల పావని, బుర్రా ప్రసాద్, వరలక్ష్మి కొమర కమళ,తదితరులు పాల్గొన్నారు.


స్త్రీలకు ఆశీర్వదిస్తున్న దృశ్యం

దేశం హయాంలో అన్ని కులాలకు న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, మనం న్యూస్ : తెలుగుదేశం హయాంలో అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ సంక్షే పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ అన్నారు. బుధవారం స్థానిక వేల్పులవీధి కళ్యాణ మండపంలో 5, 6, 10 వార్డుల ప్రజలతో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కులాల కుమ్ములాటలను కొంతమంది ప్రత్సోహిస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అగ్రకులాలలోని పేదలను గుర్తించి వారి సంక్షేమానికి ట్రస్టులను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం గొప్ప విషయమని అన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి, కాపుల అభివృద్ధికి ట్రస్టులు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసారని అన్నారు. అలాగే దీర్ఘకాలంగా ఉన్న కాపుల రిజర్వేషన్ విషయంలో కూడా ముఖ్యమంత్రి చొరవ చూపి పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అనకాపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి తనను అభినందించినట్లు తెలిపారు. జన్మభూమిలో వచ్చిన ప్రతి అర్జీ కూడా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా మంజూరు అయిన చెక్కులను ఆయన అందించారు. అలాగే చంద్రన్న కానుకలను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ, జన్మభూమి కమిటీ సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, వేల్పులవీధి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బస్‌స్టాప్ ఆక్రమణ



పూర్ణమార్కెట్,మనంన్యూస్: ఇక్కడొక బస్ స్టాఫ్ వుండేది ...కాని అది అక్రమణకు గురైంది.. . దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటు న్నారు. ఇంతకీ బస్‌స్టాఫ్‌ను అక్ర మించిం దెవరు? దానికి అనుమ తులు ఇచ్చిందెవరు ..?ప్రయాణీకలు సౌకర్యార్థం ఏపిఎ స్టీఆర్టీసి చౌల్ట్రీదరి విశాఖసెంట్రల్ ఎదురుగా బస్‌స్టాప్‌ను నిర్మిం చారు.ఇంత వరకు బాగానే వుంది. ప్రస్తుతం ఆస్‌స్టాఫ్ ప్రయాణీకులకు ఉపయోగపడటంలేదు. ఎందుకం టేకొందరు వ్యాపారస్తులు ఆబస్‌స్టాఫ్ ను అక్రమించారు. మొదట బస్‌స్టాఫ్‌కు ఆనుకొనివ్యాపా రాలు చేసుకుంటూవచ్చారు. రానురాను ప్రయాణీకులను బయటకునెట్టి మొత్తం బస్‌స్టాఫ్‌నే వ్యాపారస్థలంగా మార్చేసారు. ఇదంతా ఆర్టీసిఅధికా రులకు ,జివిఎంసి అధికారులకు తెలిసిన ముడుపుల మత్తుకారణంగా అటువైపుతొంగి చూడటంలేదని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబందిత వ్యాపారులనుం డికాసులు తీసుకొని బస్‌స్టాఫ్‌ను వ్యాపారస్థలంగా చేసుకోవడానికి అధికారులు అనుమ తులు ఇవ్వడం వలనేవ్యాపారులు దర్జాగా అమ్మకాలు జరుపుతున్నారని విమర్శలు వెలువె త్తుతున్నాయి. దీంతో అ బస్‌స్టాఫ్ వద్దబస్సుల కోసం పిల్లపాపలతో ఎదురుచూసే ప్రయాణీ కులు కూర్చోవడానికి అవకాశంలే కుండా, ఎండ,చలి బాదలతోబయట నిలబడుతూ నానాఅవస్థలు పడుతు న్నారు. బస్‌స్టాఫ్ అక్రమణకు గురై ప్రయాణీకులు ఇబ్బందులు ఎదు ర్కొవడానికి ప్రదానకారణం చిరువ్యాపారులైతే అమ్మకా లకు బస్‌స్టాఫ్‌లో అనుమతులు ఇచ్చిన అధికా రులు మరోకారణమని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బస్‌స్టాఫ్ అక్రమణపై దృష్టి సారించి అక్కడజరుగు తున్నవ్యాపా రాలను తొలగించి ప్రయాణీకులకు బస్‌స్టాఫ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణీకులు, ప్రజలుకోరుకుంటున్నారు.

జీకేవీధి మాజీ సర్పంచ్ నారాయణరావు మృతి



గూడెంకొత్తవీధి, జనవరి 3, మనంన్యూస్: జీకేవీధి పంచాయతీ మాజీ సర్పంచ్ వండలం నారాయణరావు అనారోగ్యంతో మృతి చెందారు. జీకేవీధి పంచాయతీ పరిధిలోని పూజారిపాకలు కొత్తూరు గ్రామానికి చెందిన ఈయన సర్పంచ్‌గా పనిచేసి స్థానికుల నుంచి మన్ననలు పొందారు. అయితే ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని జీకేవీధి జడ్పీటీసీ సభ్యురాలు గంటా నళినికృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు కొర్ర బలరాం, జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు మామిడి బాలయ్యపడాల్ లు సందర్శించి నివాళులు అర్పించారు. నారాయణరావు మృతదేహాన్ని స్వగ్రామం కొత్తూరులో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని తెదేపా నాయకులు తెలిపారు.

బోయ వాల్మీకులను ఎస్టీల్లో కలపవద్దంటూ జన్మభూమిలో నిరసన



గూడెంకొత్తవీధి, జనవరి 3, మనంన్యూస్ : బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్పవద్దంటూ దేవరాపల్లి ఎంపీటీసీ సభ్యుడు మొట్టడం రాజుబాబు డిమాండ్ చేశారు. బుధవారం జీకేవీధి మండలం దేవరాపల్లి, లకవరపుపేట గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభమైన సమయంలో దేవరాపల్లిలో ఎంపీటీసీ సభ్యుడు రాజుబాబు, సర్పంచ్ బుజ్జిబాబు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మచ్చల మత్సరాజు, మాజీ సర్పంచ్‌లు రామచంద్రరాజు, పద్మకుమారిలు ఆందోళన చేశారు. బోయవాల్మీకులను ఎస్టీల్లో చేర్పవద్దని, కొండ కుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం స్థానిక తహసీల్దారు చిరంజీవిపడాల్‌కు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ, ఏటిడబ్ల్యూ లక్ష్మి, ఏట వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎం.ఎస్ విభాగం లో మెరుగైన ఇన్సెంటివ్ ఇవ్వాలి

- స్టీల్ ఏ.ఐ.టి.యు.సి డిమాండ్

ఉక్కునగరం, మనం న్యూస్ : స్టీల్ ప్లాంట్ లోని స్టీల్ మెల్ట్ షాప్(ఎస్.ఎం.ఎస్) లో ఇన్సెంటివ్ స్కీం ను మెరుగు పర్చాలని విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్(ఏ.ఐ.టి.యు.సి) ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. బుధవారం ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబడింది. ఈ మేరకు ఉక్కు ఈ.డి(వర్క్స్) ఓ.ఆర్ రమణి కి ఏ.ఐ.టి.యు.సి ప్రతినిధి వర్గం వినతి పత్రం అందచేసింది. గత రెండు నెలలుగా ఉత్పత్తిలో అధిక రికార్డులు యాజమాన్యం ఇచ్చిన టార్గెట్స్ ను అధిగమించి ఉత్పత్తిని తీస్తున్న కార్మికులకు న్యాయంగా రావాల్సిన ఇన్సెంటివ్ ను చెల్లించడం లేదని ఏ.ఐ.టి.యు.సి ఆరోపించింది. ఉక్కు ఉత్పత్తి లో కీలక విభాగమైన ఎస్.ఎం.ఎస్ లో మెరుగైన ఇన్సెంటివ్ పెంచాల్సిన బాధ్యత అయమాన్యంపైన ఉందన్నారు. యూనియన్ విజ్ఞప్తి కి స్పందించిన ఉక్కు ఈ.డి మాట్లాడుతూ త్వరలోనే ఇన్సెంటివ్ స్కీం లో మార్పులు తెస్తామని చెప్పారని ఏ.ఐ.టి.యు.సి నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ఏ.ఐ.టి.యు.సి అధ్యక్షులు జి.బోసు బాబు, నాయకులు జి.సోమన్న, మసేన్ రావు, నరేష్ కుమార్, కె.రాజబాబు, కోటేశ్వరరావు, జగదీష్, హరి కిషోర్, డి.వి.కె.రామజోగి రాజు,జి.వి.ఎస్ రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు టీడీపీ ప్రభుత్వం అన్యాయం

మత్స్యకారులకు మోసంచేస్తే పతనం తప్పదు

మాజీ మంత్రి ధర్మాన



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపడుతున్న ఆందోళన న్యాయమైనదేనని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పష్టంచేసారు. గత కొద్ది రోజులు కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు చేపడుతున్న రిలేనిరాహారదీక్ష శిబిరానికి బుధవారం మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సందర్శించి సంఘీబావం ప్రకటించారు. 24వ రోజుకు మత్స్యకారుల ధర్నా చేరుకున్నప్పటికీ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుటి ట్టనట్లయిన లేకపోవడం విచారక రమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. లేకపోతే వైఎస్సార్‌సీపీ పార్టీ మత్స్యకారుల పక్షాన పోరాడుతుందని స్పష్టంచేసారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రిలేనిరాహారదీక్ష శిబిరాన్ని మాజీ మంత్రి ధర్మానతోపాటు మైలపల్లి నర్సింహమూర్తి, మూగి గురుమూర్తి, మూగి కృష్ణమూర్తి, దూడ సుధాకర్, పి. కృష్ణమూర్తి, పు నాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర రైతు సంఘం సెక్రటరి అరుణ



మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : వంశధార నిర్వాసితులకు కనీస మౌళిక సధుపాయాలు కల్పించకుండా ప్రభుత్వం రోడ్డున పడేసిందని రాష్ట్ర రైతు కూలి సంఘ జిల్లా సెక్రటరీ తాండ్ర అరుణ అన్నారు. బుధవారంమండలంలోని శ్యామలాపురం వద్ద ఉన్న పాడలి,దుగ్గుపురం,తులగాం నిర్వాసితుల వద్దకు రాష్ట్ర కూలి సంఘ బృందం వెళ్లి నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్వాసితులకు కనీస మౌళిక సదుపాయాలుకల్పించకుండా రోడ్డున పడవేసిందని పలువురు నిర్వాసితులు తమ దృష్టికి తీసుకు వచ్చారు. చలి తీవ్రంగా ఉండటంతో గత వారం రోజుల్లో ముగ్గురు వృద్ధులు మృతి చెందారని వారు తెలిపారు. అలాగే తాగటానికి సురక్షితమైన నీరు లేదని,దుప్పట్లు కొంత మందికి ఇచ్చి మిగతా వారికి పంపిణీ చేయలేదని వారు వాపోయారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు అందరికీ పంపిణీ చేసినట్లు ప్రకటిస్తున్నారే తప్ప చాలా మంది నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేయలేదన్నారు. రాత్రి సమయంలో మగవారు ఇంట్లో లేని సమయంలో ఆడవారు ఉండటానికి భయబ్రా ంతులు చెందుతున్నారని వారు వాపోయారు. పునరావాస కాలనీల్లో రోడ్లు,విద్యుత్,మంచి నీరు సదుపాయం కల్పించేందుకు రైతు సంఘం బృందం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పాపారావు, కార్యదర్శి డి.వర్మ,శంకరరావు ,శ్రీనునాయుడు తధితరులు ఉన్నారు.

సంక్షేమ పధకాలు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వమే

మండల టిడిపి అధ్యక్షులు శివ్వాల



మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పధకాలు అందించిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వమేనని మండల టిడిపి అధ్యక్షులు శివ్వాల కిషోర్‌బాబు అన్నారు.మండలంలోని గొట్టిపల్లి,ముంగెన్నపాడు పంచాయితీ గ్రామాల్లో బుధవారం జన్మభూమి మావూరు 5వ విడత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు ముంగెన్నపాడు గ్రామంలో పలువురు మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించడం లేదని ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నించారు.జడ్‌పిటిసి వెలమల సుగుణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎన్నో పధకాలను ప్రవేశపెట్టిందన్నారు. చంద్రన్న భీమా,పించన్ తధతర పధకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగప డిందన్నారు. ఈ కార్యక్రమములో పెంపిపి ఒమ్మి క్రిష్ణవేణి,ఆనందరావు,మండల ప్రత్యేకాధికారి రాజారావు,ఎంపీడీవో సిహెచ్ మోహన్‌ప్రసాద్,తహశీల్దార్ వెంకటరావు, ఏపీవో సత్యంనాయుడు, సర్పంచ్‌లు దుంగ అమ్మన్న,యారబాటి రాంబాబు, వ్యవసాయాధికారి బి.పద్మనాభం,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతికుమారి,ఏపీఎం ధనలక్ష్మి,ఎంపిపి ప్రతినిధి శిమ్మ సాంబశివరావు,దుంగ సోమేశ్వరరావు,ధర్మాన ముసలి నాయుడు, పలుశాఖ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



మనంన్యూస్,హిరమండలం : సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమిమావూరు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపిపి ప్రతినిధి గవర చిట్టిబాబు అన్నారు. బుధవారం గులుమూరు,భగీరదిపురం పంచాయితీ గ్రామాల్లో సర్పంచ్‌లు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గులుమూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్యేశ్యంతో చంద్రబాబునాయుడు ఆరు రకాలైన సరుకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు వేగవంతంగా నిర్మించుకుంటే సకాలంలో బిల్లులు అందిస్తామన్నారు. భగీరధపురం గ్రామంలో పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న వాటికి నేటికి పరిష్కారం కాలేదని పలువురుఅధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. గులుమూరు పాఠశాల ఆవరణలో ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ప్రతినిధి లోలుగు లక్ష్మణరావు,ఎంపీడీవో వీరస్వామి,తహశీల్దార్ కాశీప్రసాదరావు, ఎంపీటీసి పైల క్రిష్ణవేణి,ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీఎం సూరమ్మ,వ్యవసాయాధికారి గాయత్రి,ప్రజా ప్రతినిధులు,మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

ముంగెన్నపాడులో సామూహిక సీమంతాలు



మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముంగెన్నపాడు గ్రామంలో జడ్‌పిటిసి వెలమల సుగుణ,ఎంపిపి ఒమ్మి క్రిష్ణవేణి,సిడిపీవో నళినీదేవి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అనూరాధ తధితరులు ఉన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి : రూ 5 లక్షలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్టీఆర్ బేబికిట్లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రతి గురువారం వైద్య పరీక్షలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వసనీయతను పెంచుతున్నామన్నారు. ఇప్పటికే గ్రామానికి మడ్డువలస నీరు అ ందించడం జరిగిందని రైతాంగానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, పింఛన్లు, అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి మాట్లాడుతూ మీఊరిని బాగుచకేసుకునేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు స్కాలర్‌షిప్‌లు సంబంధించిన చెక్కులు జాబ్ కార్డులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి బాలకృష్ణ, జిల్లా ప్రాదేశిక సభ్యురాలు లక్ష్మీ, ఎంపీపీ సూరీడమ్మ, ఎంపీటీసీ రమాదేవి, సర్పంచ్ జగన్మోహిని, డీఎంఅండ్‌హెచ్ఓ సనపల తిరుపతిరావు, డాక్టర్ మెండ ప్రవీణ్‌తోపాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపించిన జన్మభూమి ప్రసంగాన్ని వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి జన్మభూమి ప్రతిజ్ఞను హాజరైనవారితో చేయించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ఉక్కునగరం, మనం న్యూస్ : దువ్వాడ వీసెజ్ లో మూగ గిరిజన బాలిక పై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకట్రావు డిమాండ్ చేశారు. బుధవారం కూర్మన్నపాలెం కూడలిలో డి హెచ్ పి ఎస్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. ధర్నా నుద్దేశించి వెంకట్రావు మాట్లాడుతూ దువ్వాడ వీసెజ్ ఘటన సభ్య సమాజం తలదించుకునే చర్యని, పట్ట పగలు కంపెనీ లోపల అత్యాచారం జరిగితే వెంటనే పోలీస్ ఫిర్యాదు ఇచ్చి బాలికకు అండగా ఉండాల్సిన వీసెజ్ అధికారులు కేసును మాఫీ చేసే కుట్రకు పాల్పడ్డారని, నిందితుల జాబితాలో వీసెజ్ ఉన్నత అధికారులను, బస్సు యజమానిని చేర్చి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ విశాఖ నగర గౌరవ అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి మాట్లాడుతూ దోషులందరినీ నిర్భయ, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చెత్త పరిధిలో అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేసారు. బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. చింతయ్య అధ్యక్షతన జరిగిన ఈ నిరసన ధర్నాలో గిరిజన మహిళా నేతలు ఫుల్ జాస్ టొప్పో, సాంబారిబర్ల, తూఫాన్ కుమార్, బి.విజయలక్ష్మి, కె.లక్ష్మి, ఎన్.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలకు మళ్లీ మోసపోకండి

మనంన్యూస్,హిరమండలం/ఎల్ఎన్‌పేట : రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జన్మభూమి కార్యక్రమాలంటూ మళ్లీ ప్రజలను మభ్యపెట్టి కొత్త అబద్ధాలతో గ్రామసభలు నిర్వహిస్తున్నారని వైకాపా రాష్ట్ర కార్యదర్శిరెడ్డి శాంతి అన్నారు. ఎల్ఎన్‌పేట లో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ,డ్వాక్రా రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. గ్రామీణ రహదారులు అధ్వాన్నంగా కన్పిస్తున్నాయన్నారు.ఎంపిపి గ్రామ పంచాయితీ కరకవలస లో గ్రామస్తులు తమ సొంత డబ్బులు వెచ్చించుకొని సిసి రోడ్లు నిర్మించుకున్నారని, అలాగే ఇటీవల అప్పులు చేసి నిర్మించుకున్న ఇంకుడు గుంతలకు నేటికి బిల్లులు అందజేయకుండా మళ్లీ అప్పులు చేసి మరుగుదొడ్లు నిర్మించమని ప్రజలకు ఒత్తిడి తేవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే గత మూడేళ్ళ నుండి ప్రతీ జన్మభూమిలో కొత్తగా రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్నా నేటికి రేషన్ కార్డులు పూర్తి స్థాయిలో అందించలేదన్నారు. ఈ కార్యక్రమములో వైకాపా మండల అధ్యక్షులు కిలారి త్రినాధు లు,నాయకులు పెనుమజ్జి విష్ణు,లోచర్ల మల్లేశ్వరరావు,యర్ర జనార్ధనరావు,కొల్ల క్రిష్ణ,జి.యోగి.పి.తవిటినాయుడు తదితరులు ఉన్నారు.

సావిత్రీబాయి పూలే ఆదర్శం

శర్వాణి విద్యాలయంలో 187వ జయంతోత్సవం

శర్వాణి విద్యాలయం అధినేత అంధవరపు సూరిబాబు

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మెన్నత వ్యక్తి సావిత్రీబాయిపూలే అని శర్వాణి విద్యాలయ అధినేత అంధవరపు సూరిబాబు అన్నారు. బుధవారం అరసవల్లి శర్వాణి విద్యాలయంలో మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187వ జయంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సూరిబాబు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో స్త్రీలకు విశిష్ఠ స్థానం, గౌరవం ఉందని స్త్రీ జాతిలో ఆణిముత్యం సావిత్రీబాయిపూలే అన్నారు. మహారాష్ట్రలో ఓ కుగ్రామంలో జన్మించిన సావిత్రీబాయిపూలే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని నేటి తరం సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తన భర్త వద్దే చదువు నేర్చుకొని ఉపాధ్యాయురాలుగా ఎందరో స్త్రీలకు విద్యాబుద్ధులు నేర్పి మహిళల అభ్యున్నతికి సావిత్రీబాయిపూలే కృషిచేసారని తన భర్త సాయంతో శిశుహత్యలకు వ్యతిరేకంగా మొదట ఆశ్రమం స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే అని ఆమె సేవలను కొనియాడారు. పూనాలో ప్లేగువ్యాధి ప్రబలి ఎందరో మృత్యువాత పడిన సందర్భంలో తాను మాత్రం ఎంతో మంది శిశువులకు సేవ చేసిన మెన్నత మాతృమూర్తి సావిత్రీబాయిపూలే అని అన్నారు. ముందుగా సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. చంద్రపతిరావు, మాట్లాడుతూ మహిళ విద్యాభ్యున్నతికి సావిత్రీబాయిపూలే ఎంతగానో కృషిచేసారని విద్యార్థులు ఉన్నత విద్యాధికులు కావాలని కోరారు. ఎందరో విద్యార్థులను క్రమశిక్షణ గల విద్యార్థులుగా ఉన్నతులుగా తీర్చిదిద్దిన కోరాడ లక్ష్మీరాజ్యంను ఈ సందర్భంగా అంధవరపు సూరిబాబు తదితరులు సత్కరించారు. సన్మాన గ్రహీత లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విలువలతో కూడిన విద్యనందించే శర్వాణి వంటి విద్యాలయంలో విద్యార్థులు చదువుకోవడం ఎంతో అదృష్టమన్నారు. కరస్పాండెంట్ ఆంజనేయులు మాట్లాడుతూ స్త్రీ గడపదాటని రోజుల్లో సావిత్రీబాయి పూలే చదవడమే కాకుండా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా విద్యను బోధిస్తూ తనసంపాదనతో ఎన్నో మహిళా పాఠశాలను స్థాపించిన సంఘ సేవకురాలని కొనియాడాఉ. శర్వాణి విద్యాలయ హెడ్మిస్ట్రస్ రేఖ మాట్లాడుతూ సావిత్రీబాయి కృషిఫలితంగానే ప్రతి మహిళా నేడు ఉన్నత విద్యను అభ్యసిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. దేవభూషన్, మూల నారాయణరావు, ఎ. హరిబాబు, కంట వేణు, బోసి మన్మధరావు,, కోరాడ రమేష్, విద్యార్థులను ఆశీర్వదిస్తూ అభిభాషించారు. సమావేశంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం.. నిందితులు అరెస్టు

గాజువాక: మనం న్యూస్: అభం శుభం తెలియని మూగ చెవుడు కలిగిన గిరిజన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన 45 ఏళ్ళ వ్యక్తితో పాటుగా అతనికి సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. దువ్వాడ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం దువ్వాడ పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సావేశంలో సౌత్ జోన్ లా అండ్ ఆర్డర్ ఏసిపి కె. రామ మోహన్ రావు, ఎస్సీ ఎస్టీ ఎసిపి ప్రవీణ్ కుమార్‌లు జరిగిన సంఘటన వివరాలు వెల్లడించారు గతనెల 30వ తేదీన 15 ఏళ్ళ మైనర్ గిరిజన బాలిక దువ్వాడ సెజ్‌లో రోజువారీ కూలిపని చేస్తుంది. పనిముగించుకొని నివాసానికి వెలుతున్న క్రమంలో అదే ప్రాంతంలో ఉన్న ప్రైవేటు బస్ డ్రైవర్ చింతాడ విశ్వనాధ్ అనే వ్యక్తితో సన్నిహితంగా ఉండేది. అదే అదునుగా మైనర్ బాలికను బస్సులోపలకు లాక్కు వెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డాడు.బాలిక ఏడ్చుకొంటూ పరుగులే తీయడంతో అక్కడేఉన్న సెక్యూరిటీ గార్డు బలికను నిలదీయగా జరిగిన సంఘటన చెప్పడంతో అక్కడినుండి అత్యాచారానికి పాల్పడిన డ్రైవర్ పరారైయ్యాడు. ఇంతలో బస్సు యాజమానికి సమాచారం తెలిపడంతో సెక్యూరిటీ గార్డు సహకారంతో బాధిత మైనర్ బాలికకు ఒక లక్ష రూపాయలు, వైద్యం నిమిత్తం 20 వేలు ఇచ్చేందుకు ఒప్పందాలు కుదరడంతో సమస్యసద్దుమణిగిందని అనుకున్నారు. ఇంతలో బాలిక ఏడ్చుకొంటూ వెళ్ళి సోదరుడు గొల్లూరి సుభాస్ చంద్రబోస్‌కు జరిగిన సంఘటన తెలపడంతో గ్రామస్తుల సహకారంతో బాదితురాలి సోదరుడు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు అందుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంతలో సిటిపోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు సిపి ఆదేశాలతో ఎస్సీ ఎస్టీ ఎసిపి ప్రవీణ్ కుమార్ కేసును దర్యాప్తు చేట్టారు. జరిగిన సంఘటనలో నిందితుడు డ్రైవర్ చింతాడ విశ్వనాధ్‌తో పాటుగా బాదిత బాలికకు సొమ్ములు ఇచ్చేందుకు ప్లాన్ చేసిన సెక్యూరిటీ గార్డు మోటూరి సూర్య ప్రకాశరావు, బస్సు యజమాని ముమ్మల అప్పలరాజులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. మైనర్ బాలికచే పనులు చేయిస్తున్న కంపెనీపై లేబర్ కమీషన్ కేసు వేసినట్లు తెలిపారు. బాధితురాలికుటుంబం అరుకు వెల్లీ లోతూరు గ్రామం అని తెలిపారు. నిందితులపై నిర్భయ చట్టం, పిఐసిఎస్ఒ,ఎస్సీ ఎస్టీ పిఒఎ సెక్షన్‌లను వేసినట్లు పోలీసులు తెలిపారు.

బాధిత మైనర్ బాలిక తరపున గ్రామ పెద్దల ఆందోళన....


బాలిక పనిచేస్తున్న కంపెనీ హెచ్ ఆర్ ప్రమేయం ఉందని అతన్ని కేసులో నుండి తప్పించే కార్యక్రమాలు చేసి అతన్ని వదిలారంటూ బాధితురాలి తరపున గ్రామ పెద్దలు బుధవారం దువ్వాడ స్టేషన్ వద్ద కొద్ది సేపు ఆదోళన నిర్వహించి పోలీసులను నిలదీసే ప్రయత్నాలు చేయగా విచారణ ఇంకా కొనసాగుతుందని నిందితులు ఎవరున్నా ఉపేక్షించేది లేదని పోలీసులు దువ్వాడ గ్రామ ప్రజలకు, అరుకు వెల్లీ గ్రామ పెద్దలకు తెలియజేయడంతో బాదిత కుటుంబ సభ్యులు వెనుదిరిగారు.

జన్మభూమిలో నేతలను నిలదీసిన వైసిపి

గాజువాక: మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలు ఇదే ఆపార్టీకి చివరి జన్మభూమి కార్యక్రమాలని పెద్ద ఎత్తున వైసిపి నేతలు ఆందోళనలు నిర్వహించారు. బుధవారం 63,64 వార్డులకు గాను గాజువాక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించా రు. ఈ కార్యక్రమం వద్దకు మాజీ కౌన్సిలర్ పల్లా చినతల్లి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు, నాయకులు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలు ఎన్నింటిని పరిష్కరించారో శ్వేతపత్రం విడుదల చెసి ప్రజలకు తెలపాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును డిమెండ్ చేసారు. ఎమ్మెల్యే పల్లా ఎంత వారించిన వైసిపి నేతలు వినకపోవడంతో ఇంతలో తెదెపానేతలు కలుగజేసుకొని వారితో వాగ్వాదానికి దిగారు. ఒకరి పై ఒకరు దుర్భాషలాడుకొంటూ ఒకరిపై ఒకరు తోసుకొనే ప్రయత్నాలు చేయడంతో సమస్య తీవ్రతను గ్రహించిన పోలీసులు ఆందోళన కారణంగా వారు రంగప్రవేశం చేసి వైసిపి నేతలను అక్కడి నుండి తరలించారు. జన్మభూమి కార్యక్రమాలు ప్రజలను పీక్కుతినేందుకేనని వైసిపి నేతలు ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో వందల కోట్ల రూపాయలతో అబివృద్ధిపనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ప్రభుత్వ ఇళ్ళ మంజూరు తదితర ప్రభుత్వ పధకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సోమన్నారాయణ, గాజువాక తాహశీల్దార్ వేణుగోపాల్, జన్మభూమి ప్రత్యేక అదికారి డి సకలారెడ్డి, మాజీ కార్పోరేటర్ పల్లా శ్రీనివాస్ , రఫి పాల్గొన్నారు.

కంచరాంలో అగ్నిప్రమాదం

(మనం న్యూస్ పొందూరు) పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతు కూలీలకు చెందిన రెండిళ్లుఅగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాధమికంగా అంఛనా వేసారు. పెద్దిపాటి త్రినాద్, వండా న చెంచులకు చెందిన రెండిళ్ల ఈ అగ్నిప్రమా దంలో ఖాళీ బూడిద య్యాయి. అగ్ని ప్రమా దంలో బాధితు లు ఇంట్లో కనీస సామగ్రి సైతం తీయలేని



పరిస్థితికి లోనయ్యారు. త్రినాద్‌కుచెందిన ఇంట్లో యాబై వేల నగదు, మూడు తులాల బంగారం అగ్నికి ఆహుతికాగా చెంచుల ఇంట్లో రేషన్‌కార్డులు, తది తర నిత్యవసర సరుకులు అగ్నికి ఆహుత య్యాయి. బాధితులు రెక్కాడితే గానీ డొక్కనిండని రోజు కూలీలు కావడంతో వీరంతా అగ్ని ప్రమాద ంలో కట్టుబట్టలతో మిగలడం అందర్ని కన్నీళ్ల పర్యంతంచేసింది. స్థానికా సర్పంచ్ వండాన సత్యం బాధిత కుటుంబానికి సత్వర సహాయ కార్యక్రమాలు అందించారు.

మనం మార్గం
గురువారం
4 | జనవరి
2018
www.manamnews.com

1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కిందివాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్నీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి.మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్‌దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూణె
3) వార్ధా 4) ఢిల్లీ

19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్.మేల్కోటి

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

2) బులుసు సాంబమూర్తి
3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్

27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. షాబందర్ అధికారి విధి?
1) అంత:పుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విమానాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటీష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే?
1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కిందివాటిలో సరైన జత ఏది?
1) యానాం - ఫ్రెంచ్
2) గోవా - పోర్చుగీసు
3) పులికాట్ - డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి.రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం.ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి

40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు

44. కిందివాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ

45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
3) టాబరెట్లు 4) జెస్యూట్లు

46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడం 2) బెంగాలీ
3) పంజాబీ 4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు 4) షాజహాన్

48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
1) మైకేల్ మదుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
3) దాదాబాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కిందివాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సే మెక్‌డోనాల్డ్
2) లాయిడ్ జార్జి
3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4;	2) 3;	3) 1;	4) 1;
5) 4;	6) 2;	7) 1;	8) 2;
9) 1;	10) 2;	11) 3;	12) 3;
14) 4;	15) 4;	16) 2;	17) 4;
18) 4;	19) 4;	20) 3;	21) 2;
22) 3;	23)4;	24) 1;	25) 1;
26) 2;	27) 4;	28) 3;	29) 2;
30) 2;	31) 4;	32) 3;	33) 1;
34) 1;	35) 4;	36) 3;	37) 4;
38) 2;	39) 3;	40) 1;	41) 2;
42) 4;	43) 1;	44) 4;	45) 4;
46) 2;	47) 3;	48) 4;	49) 4;
50) 2;	51) 4;	52) 4;	53) 1;
54) 2;	55) 2.		

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ప్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
3) క్రోమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనునాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హుఫ్‌మిస్టర్ 2) హాబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతఃఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటలమ్

31. సాంటలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సీన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుద్ధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోఫోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్పోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లాక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలైటికా
ii) ట్రిపనోమా గాంబియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ఫ్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్ఎస్‌డి a) ఎరిత్రోక్సిలాన్
ii) కెఫీన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4;
5) 1; 6) 2; 7) 4; 8) 1;
9) 1; 10) 4; 11) 3; 12) 3;
13) 4; 14) 3; 15) 4; 16) 2;
17) 2; 18) 3; 19) 2; 20) 1;
21) 2; 22) 2; 23) 3; 24) 3;
25) 2; 26) 3; 27) 3; 28) 4;
29) 3; 30) 2; 31) 3; 32) 2;
33) 4; 34) 1; 35) 1; 36) 4;
37) 1; 38) 3; 39) 4; 40) 3;
41) 2; 42) 2; 43) 2; 44) 2;
45) 2; 46) 4; 47) 1; 48) 2;
49) 2.

దుర్గగుడి వ్యవహారంపై సీఎంకి లేఖ రాస్తా

స్వామి స్వరూపనందేంద్ర సరస్వతీ స్వామి



పెందుర్తి, మనం న్యూస్: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో జరిగిన తాంత్రిక పూజలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాస్తానని శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీస్వామి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి త్వరలో పీఠాధిపతులు సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే దేవాలయాలపై ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై కోర్టులో కేసు వేస్తామన్నారు. దేవాలయ వ్యవస్థను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి స్వలాభం కోసం చూస్తున్నారని, అది ఎంత మాత్రం సహించలేని విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవాలయ ఆదాయాల మీద ఉన్న మక్కువ దేవుడి మీద లేకుండా పోయిందన్నారు. విజయవాడ దుర్గ గుడిలో రెండు సంవత్సరాలుగా అనేక అపరచారాలు జరుగు తున్నాయన్నారు. ఇది చాలా దురదృష్టకరమని, దేశానికి కూడా అరిష్టమని చెప్పారు. భక్తులకు ప్రమాదం కలిగించే తాంత్రిక పూజలు అమ్మవారి ఆలయంలో నిర్వహించడం భరించలేనిదన్నారు. ప్రభుత్వం, దేవాదాయ శాఖ నిజ నిర్ధారణకు ఎందుక ఆదేశించలేదో వెంటనే చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

పసుపు వర్ణంలో ఇచ్ఛాపురం



(ఇఛ్ఛాపురం మనం ప్రతినిధి) : ఇఛ్ఛాపురం బీముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమా నికి అన్ని ఏర్పాట్లు పూర్తీ అయ్యాయని స్థానిక ఎం ఎల్ ఏ బెందాలం అశోక్ గారు మాట్లాడారు.అలాగే అందరు ఐక్యంగా ఉండి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని సూచించారు.మొత్తానికి ఒక ముఖ్యమంత్రి వస్తే ఎలాంటి హడావిడి ఉంటుందో ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.ఈ ఏర్పాట్ల పర్యవేక్షణ లో చిన్న చిన్న సర్దుబాట్లను అధికారులు దిగువ అధికారులతో స్వీట్ వార్నింగ్ లతో చేయిస్తున్నారు,మొత్తానికి ఎక్కడ చూసిన పోలీసులు,పసుపు జెండాలు తోరణాలతో ఇఛ్ఛాపురం నిండి కళ కళ లాడుతూ కన్పిస్తుంది.ఈ పర్యవేక్షణ లో జాయింట్ కలక్టర్ చక్రధర్ రావు, అడిషనల్ డీ ఎస్ పీ పనసా రెడ్డి,డీ ఎస్ పీ.రాఘవ,డి ఆర్ డి ఏ కిషోర్ బాబు,ఎం ఎల్ ఏ అశోక్ బాబు,తహసీల్దార్,ఎం. సురేష్ కుమార్,నర్తు నరేంద్ర యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

మార్కెట్ విస్తరణకు షిమ్‌కు బాధ్యతలు

విశాఖపట్నం, మనం న్యూస్: ఆటోమోటివ్ రంగంలో 30 సంవత్సరాలకు అనుభవమున్న కియో మోటార్స్ ఇండియా ప్రైవేట్ మేనేజింగ్ డైరక్టర్‌గా కుక్ హున్ షిమ్‌ను నియమించినట్లు ఆ సంస్థ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ మార్కెట్‌లో విస్తరణకు షిమ్ బాధ్యత వహిస్తారనీ, దేశంలో కెఎంఐ నిర్మిస్తున్న తొలి తయారీ కేంద్రం నిర్ధేశించిన ప్రణాళిక ప్రకారం జరిగేలా, అనుకున్న సమయంలో అవి పూర్తయ్యేలా చూడడంలో షిమ్ కీలక భూమిక పోషించారు. ఆటోమోటివ్ మార్కెట్‌లో అయిదో స్థానంలో ఉన్న దేశంలో కియా మోటార్స్ బలోపేతానికి కృషి చేస్తారన్నారు.

కంపోస్ట్ తయారీ కేంద్రాలుగా ఘనవ్యర్థాల బదిలీ కేంద్రాలు

కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం, మనం న్యూస్ :కంపోస్ట్ తయారీ కేంద్రాలుగా ఘనవ్యర్థాల బదిలీ కేంద్రాలను (సాలిడ్ వేస్ట్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్) రూపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గాజువాక ఐదవజోన్‌కు చెందిన ఘణవ్యర్థాల బదిలీ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఘణవ్యర్థాల బదిలీ కేంద్రాల స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేయాలని పేర్కొన్నారు. ఐదవజోన్, 52వ వార్డులోని డ్రైరిసోర్స్ సెంటర్, నడుపూరు గెడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెడ్డలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా నడుపూరు, పెదకోరాడ గెడ్డల అభివృద్ధికి, స్థలాల పరిరక్షణ, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం 52వ వార్డు లోని డ్రైరిసోర్స్ కేంద్రాన్ని పరిశీలించారు. డ్రైరిసోర్స్ సెంటర్‌ను మరమ్మత్తులు గావించి పూర్తి వినియోగంలోకి తేవాలని సూచించారు. డి.ఆర్.సి ప్రాంగణంలోని కార్యాలయం, మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయాలని, మైదానాన్ని ఆటలకు వినియోగించుకోనేవిధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. తొలుత ఘణవ్యర్థాల బదిలీ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న కంపోస్ట్ బెడ్స్, షెడ్లు పరిశీలించారు. కంపోస్ట్ బెడ్‌లు ఎత్తు పెంచాలని, ప్లాట్ ఫారంలను సక్రమంగా వినియోగించడం, ఆధునిక కంపోస్టింగ్ యంత్రాలద్వారా నిర్వహించాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, ఇ.ఇ నాగేశ్వరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం,ఏసిపి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



చిరస్మరణీయులు వైఎస్సార్, ఎన్టీఆర్

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాలను త్యాగంచేసిన మెన్నత వ్యక్తులు దివంగత ఎన్టీఆర్, వైయస్ .రాజశేఖర్‌రెడ్డిలని వీరు ఎప్పటికీ ప్రజల హృధయాల్లో ఛిరస్మరణీయులుగా నిలిచి ఉంటారని ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి అన్నారు. జిల్లాకు బుధవారం హాజరైన ఆమె పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాతపట్నంకుచెందిన జయప్రకాశ్‌రెడ్డి ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి జిల్లాకు వచ్చానని లక్ష్మీపార్వతి స్పష్టంచేసారు. 1996లో తాను పాతపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలోనూ జయప్రకాశ్‌రెడ్డి కుటుంబం అందజేసిన సహకారం చూపించిన అప్యాయత ఎప్పటికీ మరచిపోలేనని ఆభావంతోనే పాతపట్నం వెళ్లి జయప్రకాశ్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించినట్లు ఆమె తెలిపారు.తిరుగు ప్రయాణంలో జిల్లా కేంద్రం శ్రీకాకుళంలోగల వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఆమె సందర్శించి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు లక్ష్మీపార్వతి వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులా దివంగత ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు ప్రజలకు భూటకపు హామీలిచ్చి మోసంచేసి అధికారంలోకి రాలేదని నిరంతరం పేదల అభ్యున్నతికి వారి ఇంటికే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేరువచేసేందుకు ఎన్టీఆర్, వైయస్‌లు తపన పడ్డారని లక్ష్మీపార్వతి గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధర్మాన కృష్ణదాస్, అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, టి. కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

